# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 236 | హైదరాబాద్ | మంగళవారం | 10- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-






# సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ అంటేనే కవులు, కళాకారులకు పుట్టినిల్లు
- డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు ఇష్టమైన రోజు
- తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకోవడం మన అదృష్టం
- గతంలో ఒక పార్టీ తమ కుటుంబం కోసమే ఆలోచించింది
- కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజల కోసం ఆలోచిస్తుందన్నాది
- పదేళ్లలో బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చింది
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'టీజీ'గా 'టీఎస్'
- అందెశ్రీని సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు



**హైదరాబాద్,డిసెంబర్9(ప్రజాక్షేత్రం:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయంత్రం హైదరాబాదులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. వేదమంత్రాల సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గేయ రచయిత అందెశ్రీని సీఎం సన్మానించారు.గుండుపూసలు, హారం, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్న కంకులు తెలంగాణ తల్లి చేతిలో పొందుపరిచారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. సచివాలయం, ట్యాంక్ బండ్ పరిసరాలు జనసముద్రంగా మారాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు అని అన్నారు. సోనియా జన్మదినం రోజే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. డిసెంబర్ మిగతా 2లో..

# ప్రజల ఆకాంక్షలకు ప్రతి రూపంగా తెలంగాణ తల్లి

- తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు
- సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తి
- అందరితో చర్చించి.. తల్లి విగ్రహానికి రూపకల్పన
- రాజకీయాలు మాని విగ్రహావిష్కరణలో పాల్గొనాలి
- ఇకనుంచి డిసెంబర్ 9ననే తెలంగాణ ఆవిర్భావం
- తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 9న జరిగింది
- తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు
- తెలంగాణ కోసం ఎందరో పోరాటాలు.. మరెందరో ఆత్మబలిదానాలు
- అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,డిసెంబర్9(ప్రజాక్షేత్రం:**

డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని మిగతా 2లో..

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

# ఈ నెల 16 వరకు వాయిదా



**హైదరాబాద్,డిసెంబర్9(ప్రజాక్షేత్రం:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీకి వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సభలో వెల్లడించారు. ఈ విగ్రహావిష్కరణకు మిగతా 2లో..

## కోఠి డీఎంఈ కార్యాలయం ముందు

# ఆశా వర్కర్ల ఆందోళన

- 18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్
- కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు
- ఆశా వర్కర్లపై చేయి చేసుకున్న పోలీసులు
- ఇద్దరు ఆశా వర్కర్ల పరిస్థితి విషమం
- ఆశా వర్కర్లపై దాడిని ఖండించిన హరీశ్‌రావు
- మాతృమూర్తులపై మగ పోలీసులతో దౌర్జన్యామా..?
- సీఎం రేవంత్‌పై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్

2 లో





## తెలంగాణ ప్రజల ఆకాంక్షలే

# మాకు ముఖ్యం

- ఎక్కడైనా తల్లికి కిరీటం ఉంటుందా
- తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ
- విగ్రహ ఏర్పాటు, రూపకల్పనపై అసెంబ్లీలో మంత్రుల వివరణ

**హైదరాబాద్,డిసెంబర్9(ప్రజాక్షేత్రం:**

తెలంగాన తల్లి రూపం, విగ్రహ ఏర్పాటుపై సిఎం రేంవత్ రెడ్డి చేసిన ప్రకటనపై అసెంబ్లీలో వాడీవేడీ చర్చ సాగింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు అన్నారు. సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ..ఇది తెలంగాణ రాష్ట్ర ప్రకటన రోజు.. నాలుగు కోట్ల ప్రజల కోరిక తీరిన రోజు అని అభివర్ణించారు. ఈ విషయాన్ని సభలో ప్రతిపక్ష నేత గతంలో మిగతా 2లో...



## పార్లమెంట్ ఎదుట

# ఎంపీల ఆందోళన

- అదానీ ఫొటోలతో రాహుల్ నిరసన

**న్యూఢిల్లీ, డిసెంబర్9 ప్రజాక్షేత్రం:**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అదానీ వ్యవహారంపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలంతా నిరసనకు దిగారు. ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అయితే, ఈ నిరసనలకు తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు హాజరు కాలేదు.కాగా, కేంద్రంలో బీజేపీని అధి కారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో



సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూట మికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో మిగతా 2లో...

# సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మెదటిపేజీ తరువాయి

9 తెలంగాణ ప్రజలకు ఇష్టమైన రోజని, కృష్ణా, గోదావరి నదులు హైదరాబాద్‌లో ప్రవహించినట్లు ఉందన్నారు. ఈరోజు తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకోవడం మన అదృష్టమని, తెలంగాణ వారికి ఎన్నో అవమానాలు ఎదురయ్యాయని అన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందని, మా పార్టీ మాత్రం ప్రజల కోసం ఆలోచిస్తుందన్నారు. యావత్ తెలంగాణ మొత్తం పండగ చేసుకునే పర్వదినం డిసెంబర్ 9గా అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టి మొదటి ఏడాదిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకుందని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఉమ్మడి రాష్ట్రం సమయంలో తెలంగాణ సంస్కృతిని అవహేళన చేశారని, నేడు మన సంస్కృతి సాంప్రదాయాలు చాటి చెప్పేలా తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకున్నామన్నారు. గత పాలకులు కుటుంబం గురించి ఆలోచించారే కానీ యావత్ తెలంగాణ గర్వించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలన్న ఆలోచనకు నోచుకోలేదంటూ బీఆర్ఎస్ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. తాను తెలంగాణ తల్లిని చూసిన సమయంలో తన తల్లిని చూసిన భావన కలిగిందని, అదే భావన యావత్ తెలంగాణ కలిగే విధంగా తెలంగాణ తల్లిని రూపొందించినట్లు తెలిపారు. తెలంగాణ అంటేనే కవులు, కళాకారులకు పుట్టినిల్లని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాము 'టీఎస్'ను 'టీజీ'గా మార్చామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న రోజుల్లో అందరూ 'టీజీ' అని రాసుకున్నారని గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వం 'టీఎస్' అని తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతిచోట 'జయ జయహే తెలంగాణ' వినిపించేదని, కానీ రాష్ట్రం వచ్చాక ఆ గేయానికి గౌరవం దక్కలేదని విమర్శించారు. అందుకే తాము ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. తెలంగాణ పదేళ్ల పాటు వివక్షకు గురైందన్నారు. ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి ఊపిరిలూదారని, వారిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తాము సంక్షేమం వైపు నడిపిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో ఎందరో కవులు, కళాకారులు, రచయితలు వారి పాటలతో యావత్ తెలంగాణ యువతను చైతన్యపరిచి ఉద్యమం వైపు సాగించడంతోనే తెలంగాణ సాధ్యమైందని సీఎం అన్నారు. తెలంగాణ కోసం గొప్ప కవులు, కళాకారులు కృషి చేశారని, వారిని సన్మానించుకోవడం సత్కరించుకోవడం మన బాధ్యతగా సీఎం పేర్కొన్నారు.వారిలో గూడా అంజయ్య, గద్దరన్న, బండి యాదగిరి, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, పాశం యాదగిరి, యాదగిరి రావులకు ఫ్యూచర్స్ సిటీలో 300 గజాల స్థలము, ప్రభుత్వం నుండి కోటి రూపాయల ఆర్థిక సాయం, తామర పత్రాన్ని కూడా అందజేస్తున్నట్లు సీఎం బహిరంగ సభ సాక్షిగా ప్రకటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పదేళ్లలో బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చిందని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని, కాంగ్రెస్ వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రజలకు ఎంతగానో స్వేచ్ఛ లభించిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించామని, అలాగే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.

బీఆర్ఎస్ చేసిన అప్పులకు రూ.64 వేలకోట్ల వడ్డీ చెల్లించామని, ఇకపై ప్రతిఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు భట్టి తెలిపారు. ఇప్పటివరకు ఎవరూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టలేదని, తొలిసారి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన డ్రోన్ షో ప్రజలను ఆకట్టుకుంది. ఈ డ్రోన్ షో ద్వారా ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రవేశపెట్టిన పథకాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేయడం విశేషం. ప్రజా పాలన ముగింపు ఉత్సవాల సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలన్నీ జనసంద్రంగా మారాయి. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలే మాకు ముఖ్యం

మెదటిపేజీ తరువాయి

స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్లలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏమీ రాలేదని చెప్పారు. అమ్మలాంటి తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుంటున్న ఈరోజు.. సభకు వచ్చి శుభాకాంక్షలు చెప్పేది పోయి.. బయట నిరసనలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. వారికి తెలంగాణపై ప్రేమ లేదని, సొంత ఎజెండాతో పనిచేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు- మన ఇంట్లో అమ్మలా ఉండాలని తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తెలంగాణ రాదనుకున్న సమయంలో నాలుగుకోట్లు మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తల్లి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు చరిత్రలో నిలిచి పోయిన రోజు అన్నారు. మా ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో కాల్చుకుని జై తెలంగాణ అనే నినాదంతో నాలుగు రోజులు మృత్యువుతో పోరాటం చేసి మృతి చెందాడని అసెంబ్లీలో గుర్తు చేసుకున్నారు. ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు.. మన అస్తిత్వనికి ప్రతికలైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం అని మంత్రి అన్నారు. నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా అన్నారు. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే అన్నారు. మిలియన్ మార్చ్ లో రబ్బర్ బు÷-లలెట్స్ తగిలినా వెనక్కి తగ్గలేదన్నారు. ఇన్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు.. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం అన్నారు. తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉంటుందని భావిస్తే.. ఇదేంటి ఇలా ఉందనిపించిందన్నారు. మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమజీవులకు ప్రతీకలైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించిందని తెలిపారు. తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చైతన్యం.. కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయన్నారు. అందుకే, ఇప్పుడు తెలంగాణ అస్థిత్వాన్ని సరైన స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. ఈ క్రమంలోనే మన అస్థిత్వానికి ప్రతీకలు, నిజాయితీకి నిలువుటద్దాలు, కష్టానికి ప్రతిరూపాలైన వ్యవసాయం చేసుకునే స్త్రీమూర్తిని.. పోలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు. తెలంగాణ తల్లి నమూన విడుదల చేయగానే.. తలపై కిరీటం లేదు, మెడలో నె÷-లకెస్ లేదు, వంటికి పట్టుచీర లేదు.. తెలంగాణ అస్థిత్వాన్ని ఆగం చేస్తున్నరని కొందరు కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు.మన తల్లికి కిరటం లేదు.. మన తల్లికి మెడలో నెక్లేస్ లేదు.. అచ్చ తెలంగాణ మహిళను పోలి ఉంటే అస్తిత్వం దెబ్బతిందా? అని ప్రశ్నించారు. కిరీటం లేదని అమ్మను అమ్మ కాదంటమా? ఇదెక్కడి వాదన అని అసెంబ్లీలో కోమటి రెడ్డి మండిపడ్డారు. మంత్రిగా.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకునిగా.. నేను వాళ్లకు ఒక మాట చెప్పదల్చుకున్న అన్నారు. రాజకీయ ఎదుగుదల కోసం తెలంగాణ పేరు తొలగించుకునే అవకాశవాద పార్టీ కాదు కాంగ్రెస్ అన్నారు. ?రాజకీయాల కోసం తెలంగాణను తీసేసి బీఆర్ఎస్ అని పెట్టుకున్నవాళ్లకి తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ పేరుకు ముందు తెలంగాణ అని రాసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇకపోతే తెలంగాణ రావడానికి కారణం సోనియాగాంధీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ చిహ్నంలో మార్పు జరగలేదన్నారు. తెలంగాణ గీతాన్ని రూపొందించి అధికారికంగా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. గతంలో ఉన్న విగ్రహాలు పార్టీకి సంబంధించినవని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం ప్రభుత్వపరంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్ర ప్రజల భావోద్వేగాలకు అనుగుణంగా రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఇటీవల వరదలు వస్తే కేంద్రం కేవలం రూ.400 కోట్లు ఇచ్చిందని విమర్శించారు. కేంద్రం నుంచి నిధుల సాధనకు అందరం కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సొంత అజెండాతో తెలంగాణ తల్లి విగ్రహం చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. తమ ప్రభుత్వం రూపొందించిన విగ్రహంలో రాష్ట్ర ప్రజల అస్తిత్వం, ఆత్మగౌరవం, పోరాటం, శ్రమైక జీవనరూపం, ఆశీర్వాదం కలగలిసిన నిండైన రూపముందని చెప్పారు. శాసనసభలో సీతక్క మాట్లాడారు.'తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తున్నామంటూ భారాస, భాజపా నేతలు మాపై విమర్శలు చేస్తున్నారు. గత పదేళ్లలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎక్కడైనా అధికారికంగా ఆవిష్కరించారా? కేటీఆర్ సోదరికి దేవతా విగ్రహ రూపాన్ని ఇస్తే ఎలా ఉంటుందో అలా పెట్టుకొని దాన్ని రాష్ట్ర ప్రజలపై రుద్దారు. నేడు మేం తెలంగాణ బిడ్డల అస్తిత్వానికి అనుగుణంగా ఉండేలా విగ్రహాన్ని రూపొందించాం. గుండెల నిండా పాడుకునే 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర గీతంగా ఏర్పాటుచేయాలనే ఆలోచన గత పాలకులకు రాలేదు. నేడు మేం చేస్తుంటే అడ్డుకుంటున్నారు. ఉద్యమ సమయంలో టీజీ అని.. అధికారంలోకి వచ్చాక టీఎస్ అని మార్చారు. అప్పుడు భాజపా మాట్లాడలేదు. పార్టీ పేరులో తెలంగాణ పదాన్ని తొలగించారు. ఇప్పుడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పెట్టిన విగ్రహాన్ని చూస్తుంటే మా అక్కాచెల్లెళ్లను చూసినట్లే ఉంది. తెలంగాణ మహిళలు మట్టి బిడ్డలు.. ఆ శ్రామిక తత్వానికి ప్రతిరూపంగా రూపొందించాం' అని సీతక్క అన్నారు.

## ప్రజల ఆకాంక్షలకు
# ప్రతి రూపంగా తెలంగాణ తల్లి

మెదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరిం చారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి అని,. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపిందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం.సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూస లు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్ర కు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందించాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. 'తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చిం చి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరి గింది. తల్లి ప్రతిరూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చిం ది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొంద రికి ఇది నచ్చలేదు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్కరోజు రాజకీయాలు పక్కన పెడ దాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. సాయంత్రం 6గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్ర హావిష్క రణకు బీఆర్ ఎస్ అధినేత,. మాజీ సీఎం కేసీఆర్, కేంద్ర మంత్రు లు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కమ్యూనిస్టు నేతలను ఆహ్వానిస్తున్నాం. అందరూ విగ్రహా విష్కరణకు హాజరు కావాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

## కోఠి డీఎంఈ కార్యాలయం ముందు
# ఆశా వర్కర్ల ఆందోళన

హైదరాబాద్,డిసెంబర్9(ప్రజాక్షేత్రం: సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసు లు వారిని అరెస్టు చేసేందుకు యత్నించారు. దీంతో ఆశా వర్కర్లకు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసు జులుం నశించాలంటూ పెద్ద ఎత్తున ఆశావర్కర్లు నినాదాలు చేశారు. ఇక ఆశావర్కర్లకు మద్దతు నిలిచిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు. కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు చేయి చేసుకున్నారు. ఎగిరెగిరి ఓ ఆశా వర్కర్‌ను మహిళా పోలీసులు కొట్టారు. బాధిత ఆశా వర్కర్ ఆ దెబ్బలకు తాళలేక తల్లడిల్లిపోయింది. ఆమెను పోలీసులు అసభ్యకర పదజాలంతో దూషించారు. ద్దరు ఆశా వర్కర్లు సొమ్మసిల్లి పడిపోయారు. ఆ ఇద్దరిని పోలీసులు పట్టించు కోలేదు. చివరకు మిగతా ఆశా కార్యకర్తలు వారిద్దరిని ఉస్మాని యా ఆస్పత్రికి తరలించారు. సంతోష అనే ఆశా వర్కర్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, వారికి వైద్యం అందిస్తున్నామని ఉస్మానియా డాక్టర్లు పేర్కొన్నారు. ఉస్మానియాలో చికిత్స పొందుతున్న ఆశా వర్కర్లను బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో పాటు పలువురు పరామర్శించారు. ఆశా వర్కర్ల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను బీఆర్ఎస్ నేతలు ఆదేశించారు. ఇక ఆశా వర్కర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోలీసుల తీరును బీఆర్ఎస్ నేతలు ఖండించారు. ఏసీపీ, సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. ఒకవైపు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు చేస్తున్నమని గొప్పలు చెబుతూ, మరో వైపు క్షేత్రస్థాయిలో విశిష్ట సేవలందించే ఆశా తల్లులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా వర్కర్ల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని అభయహస్తం మేనిఫెస్టో పేజీ నెంబర్ 26లో హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీ అమలు చేయాలంటూ ఆశా అక్కా చెల్లెళ్లు రోడ్డెక్కితే పోలీసులతో ఇష్టారీతిన కొట్టించడం దుర్మార్గం అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు సేవలందించే ఆశా వర్కర్లకు నిరసించే హక్కు లేదా? సమస్యలు పరిష్కరించాలని అడిగే స్వేచ్ఛ లేదా? తెలంగాణ ఏర్పాటుకు మందు ఆశాల గౌరవ వేతనం రూ. 1500 మాత్రమే ఉంటే, కేసీఆర్ రూ. 10 వేలకు పెంచి వారి సేవలను గుర్తించారు, వారిని గౌరవించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీ నెరవేర్చలేదు. ప్రశ్నిస్తే పోలీసులతో పళ్లూడగొట్టించే దుర్మార్గ వైఖరిని అవలంబిస్తూ, ఆశాల ఆశలపై నీళ్లు చల్లుతుండటం సిగ్గుచేటు అని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఈ పరిణామాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గ్రామ ప్రజలందరికీ మాతృమూర్తులుగా వ్యవహరిస్తున్న ఆశా వర్కర్లపై మగ పోలీసులతో దౌర్జన్యామా..? అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లులపై ఏమిటీ దుర్మార్గం..? అని రేవంత్‌పై కేటీఆర్ మండిపడ్డారు. ఆశా వర్కర్లు మీకు తల్లుల్లా కనిపించడం లేదా..? ఏం పాపం చేశారని నడిరోడ్డుపై లాగిపారేస్తున్నారు..? దళిత, బహుజన ఆడబిడ్డలపై ఇంతటి అరాచకమా..? హెూంమంత్రిగా ఉన్న మీకు ఆడవాళ్లంటే అంత చులకనా.. ఇందిరమ్మ రాజ్యమంటే అణచివేతలు, అక్రమ అరెస్టులేనా..? అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. ఆరు గ్యారెంటీలకు దిక్కులేదు కానీ.. ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని అమలుచేస్తున్నారంటూ కేటీఆర్ నిప్పులు చెరిగారు. మీ సర్కారు దాష్టీకానికి ఆశా నాయకురాలు సంతోషిని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ఆమెకు మెరుగైన వైద్యసేవలు అందించాలి. ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. లేకపోతే ఆశా వర్కర్ల ఆగ్రహజ్వాలను తట్టుకోలేరు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు
# ఈ నెల 16 వరకు వాయిదా

మెదటిపేజీ తరువాయి

అందరూ రావాలంటూ సభాముఖంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు, సభ్యులు తమ తమ అభిప్రాయాలను తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ ఎదుట నిరసనకు దిగారు. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం నమూనా అంశంపై వివరణ ఇచ్చారు. విగ్రహం నమూనా మార్పుపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం జరిగింది. పలువురు సభ్యులు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారికంగా జరుపుకోవాలని సభలో నిర్ణయించారు. అనంతరం సభను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

# పార్లమెంట్ ఎదుట ఎంపీల ఆందోళన

మెదటిపేజీ తరువాయి

విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. ముఖ్యంగా శివసేన (యూబీటీ), టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీలు శనివారం మమత చేసిన ప్రకటనపై స్పందించాయి. పరోక్షంగా ఆమెకు మద్దతు తెలిపి, కూటమిలో నాయకత్వ మార్పు చేపట్టాలన్న సంకేతాలు ఇచ్చాయి. దానికి తోడు ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కూటమి పరాజ యం, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఒకే అంశం (అదానీ అవినీతి)పై కాంగ్రెస్ కేంద్రాన్ని నిలదీయడం, అధికార పార్టీ సభను వాయిదా వేయడం తదితర అంశాలు కూటమిలోని మిగతా పార్టీల కు ఏమాత్రం రుచించడం లేదు. దీంతో కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్‌ను తప్పించాలని కొన్ని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి.




## ఫత్తేపూర్ బ్రిడ్జి పనులు పరిశీలించిన
# రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ

- పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయడానికి ట్రాఫిక్ పోలీస్ తరపున కావలసిన పర్మిషన్స్ ఇస్తాము
- కాంట్రాక్టర్ జాప్యం వల్లనే పనులు ఆలస్యం
- శాశ్వత పరిష్కారం చేయాలని ఆర్ అండ్ బీ ఆఫీసర్ రమేష్‌తో మాట్లాడిన

చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ వెంకటేశం




శంకర్ పల్లి డిసెంబర్ 09 (ప్రజాక్షేత్రం): సోమవారం రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ ఏ బాలాజీ చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ వెంకటేశం తో కలిసి ఫతేపూర్ బ్రిడ్జి శంకరపల్లి వద్ద నిలిచిపోయిన రోడ్డు పనులను మరియు అండర్ బ్రిడ్జి వద్ద వర్షం పడ్డప్పుడు నీటి నిల్వ గురించి పరిశీలించి ఆర్ అండ్ బి డీఈ రమేష్ తో మాట్లాడారు.దీనిలో భాగంగా పెండింగ్ వర్క్ ను త్వరితగతిన పూర్తి చేయాలని ట్రాఫిక్ తరఫున కావాల్సిన పర్మిషన్, సహకారాన్ని అందిస్తామని తెలిపారు. బ్రిడ్జి కింద నిలిచిపోయిన నీళ్ల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దానికి శాశ్వత పరిష్కారం చేయాలని సూచించారు. తాత్కాలికంగా జెసిబి సాయంతో నిలిచిన నీటిని తీసి వేశారు. దానికి వారు స్పందిస్తూ కాంట్రాక్టర్ జాప్యం వల్లనే పనులు ఆలస్యం జరుగుతుందని పనులను త్వరలో చేస్తామని చెప్పరు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ డివిజన్ ఏసిపి బాలాజీ, చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సోనియమ్మ వల్లే రాష్ట్ర ఏర్పాటు

- రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్



శంకర్ పల్లి డిసెంబర్ 09 (ప్రజాక్షేత్రం): 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తల్లి ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ అని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ కొనియాడారు. సోమవారం సోనియా జన్మధినం సందర్భంగా మొయినాబాద్ మండల పరిధిలోని పార్టీ కార్యాలయంలో జ్యోతి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ సోనియమ్మ వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని ఆమె తెలిపారు. 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను మన్నించి, దశాబ్దాల కలని సాకారం చేసిన అమృత మూర్తి తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో గౌరి సతీష్, మానెయ్య, పుష్పమ్మ, అనిత సురేందర్ రెడ్డి, రమ్య రెడ్డి, నాగమణి, నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ మోడీ, చంద్రబాబు కుట్రపూరితమే


- మాల జాతీయ నేతలు స్పష్టీకరణ
- గురజాడ కళాక్షేత్రంలో మారుమోగిన ఉత్తరాంధ్ర మాలల గర్జన
- వేలాదిగా తరలివచ్చిన మాలలు




విశాఖపట్నం, డిసెంబర్ 9(ప్రజాక్షేత్రం):

ఎస్సీ వర్గీకరణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలో భాగమేనని మాజీ ఎంపీ జీవి హర్ష కుమార్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు మల్లెలవెంకటరావు అన్నారు.పట్టణంలోని గురజాడ కళాక్షేత్రంలో ఉత్తరాంధ్ర మాలల గర్జన కన్వీనర్ పతివాడ రాంబాబు అధ్యక్షతన ఉత్తరాంధ్ర మాలల గర్జన కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా హర్ష కుమార్, మల్లెల వెంకటరావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మహనీయుల త్యాగాల బాటనుంచి రేపటి పిల్లల భవిష్యత్తు కోసం మాలలంతా ఐక్యంగా పనిచేసి వర్గీకరణను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం స్వార్ధ ప్రయోజనాల కోసం ఎస్సీల మధ్య చిచ్చు రేపి వర్గీకరణ అంశంతో ఆటలాడుకుంటున్నారని, వారికి మానడంతా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. రానున్న కాలంలో ఎస్సీలంతా రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపీనాథ్, ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్ఏడి పాల్, ఎస్ ఎన్ మూర్తి, నూకతోటి బాబురావు, పాల్తేటి పెంటారావు, కంఠ వేణు, గంటాన అప్పారావు, పిరు బండి జయంతి కుమార్, పెదపాటి మేఘరంజన్,మాత్రా చంద్రశేఖర్, బూసి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన కళామండలి రాష్ట్ర కార్యదర్శి ఉదయభాస్కర్ బృందం, జన చైతన్య కళాబృందం ఆలపించిన చైతన్య గీతాలు సభకులను ఆకర్షించాయి.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



వికారాబాద్, డిసెంబర్ 9(ప్రజాక్షేత్రం):

ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ పుట్టినరోజు ను పురస్కరించుకొని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్.. ఆదేశాల మేరకు వికారాబాద్ పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బిల్లపాటి. రాజ శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, పట్టణ మరియు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధానంలో మహ పడిపూజ





మొయినాబాద్ డిసెంబర్ 9 (ప్రజా క్షేత్రం)

మండలంలోని యేన్కేపల్లి గ్రామంలో శివ సన్నిధాన క్షేత్రంలో కే.కే కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహించడం జరిగింది. అయ్యప్ప బలమైన యోధుడైన దేవుడుగా గౌరవించబడ్డాడు. అయ్యప్ప ధర్మం పట్ల అంకితభావంతో పూజించబడ్డాడు నైతిక మరియు నైతిక జీవన విధానం, సైనిక నైపుణ్యాలు, ధైర్యమైన మరియు సాహసోపేతమైన యోగ యుద్ధ సామర్థ్యాలు శక్తివంతంగా ఉన్నప్పటికీ దుర్వినియోగం మరియు అనైతికంగా ఉన్నవారిని నాశనం చేయడంలో సహాయపడతాడు.అయ్యప్ప స్వామి పూజా విధానం అయ్యప్ప స్వామిని ఆవాహన చేయడం మరియు మంత్రాలు, నామవేళిలు మరియు అర్చనలను పఠించడం ద్వారా జరుగుతుంది. శ్లోకాలు పఠిస్తూ, దీపాలు వెలిగించి నెయ్యిని స్వామికి సమర్పించి పడి పూజ చేయడం ద్వారా పూజ నెరవేరుతుంది. పూజలో సన్నిధానం స్వాములు విజయ్ కుమార్ గురు స్వామి, యెలగని రమేష్ గౌడ్ గురు స్వామి, జల్లెళ్ళ శ్రీశైలం గురు స్వామి, అల్లం శేఖర్ గౌడ్ గురు స్వామి, ఎం వెంకటేష్ గురు స్వామి,రామచందర్ ముదిరాజ్ గురు స్వామి,బిక్షపతి ముదిరాజ్ గురుస్వామి, సి.హెచ్ అనంతరెడ్డి గురుస్వామి,కే అంజనేయులు ముదిరాజ్ గురుస్వామి, బి వెంకట్రావు గురుస్వామి పెంద్యాల సుమన్ గురుస్వామి,జె శ్రీశైలం యాదవ్ గురుస్వామి,మరియు ఇతర భక్తులు అయ్యప్ప పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 85 సంవత్సరాల ఉత్సవముల సందర్భముగా పత్రిక సమావేశం

- ది విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ సొసైటీ



విశాఖపట్నం, డిసెంబర్ 9(ప్రజాక్షేత్రం):

1939వ సం?లో 21 మంది సభ్యులతో ప్రారంభించబడి ప్రస్తుతం 1900 మంది సభ్యులతో రూ.125 కోట్ల టర్నోవర్తో రాష్ట్రములోనే ఉద్యోగ పొదుపు సహకార సంఘాలలో అత్యంత ప్రాముఖ్యత గల సంఘము.ఈ సంఘములో ఉన్న ముఖ్య అంశములు: ప్రతి సభ్యునకు ఏ క్యాడర్లో పని చేస్తున్న ఉద్యోగి అయినా రూ. 15 లక్షల వరకూ ఋణము మంజూరు చేయబడుచున్నది.లోన్పై వడ్డీరేటు కేవలం 10% మాత్రమే వసూలు చేయబడుచున్నది.లోన్ తీసుకున్న సభ్యుడు మరణించిన యెడల ష్యూరిటీపై గాని కుటుంబసభ్యులపైగాని ఎటువంటి భారం పడకుండా మృత సభ్యునిపై నిలిచియున్న లోన్ అంతయూ సంఘమే భరించి, చనిపోయిన సభ్యుని యొక్కఆస్థులైన మరియు తిరిగి కుటుంబసభ్యులకే అందజేయడం జరుగుచున్నది. ఇది భారతదేశ సహకార చరిత్రలోనే అమలు చేయుచున్న ఏకైక సంఘము పోర్టు కోఆపరేటివ్ సంఘము.గత 30-40 సంవత్సరముల నుండి 30%నికి తగ్గకుండా డివిడెండ్ ఇస్తున్న ఏకైక సంఘం మన పోర్టు కోఆపరేటివ్ సంఘము మాత్రమే.. సభ్యుల కుమార్తె/కుమారులకు ఉన్నత విద్యను ప్రోత్సహించవలెనని సుమారుగా రూ. 7 లక్షల వరకు ఉచిత ఆర్థిక సహాయం అందజేయుచున్నది. అనారోగ్యముతో ఉన్న సభ్యులకు ఆ ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ. 6,000/- వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సంఘం మరియు సభ్యుల పొదుపు ప్రోత్సహించవలెనని ఉద్దేశ్యముతో అనేక పథకములు ఉన్నప్పటికీ సభ్యుని జీతము ద్వారా వాలంటరీ టి.డి. రూ.6,000/- వరకు ప్రతీ నెలా పొదుపు చేసుకునేలా వెసులుబాటు కల్పించడమైనది. సభ్యుని వద్ద నుండి రికవరీ అయిన నెలసరి వాయిదాలు పోర్టు నుండు సుమా రుగా రూ. 4 కోట్ల రూపాయల వరకు సంఘ బ్యాంకు ఖాతాకు జమ చేయడం అగుచున్నది. సభ్యుడు మరణించిన యెడల దహన సంస్కా రాల క్రింద రూ. 5,000/- సంఘము ద్వారా చెల్లింపబడు చున్నది. ప్రమాదవశాత్తు ఏ సభ్యుడైనా మరణించిన యెడల ప్రమాద బీమా క్రింద రూ. 2 లక్షలు సభ్యుని కుటుంబసభ్యులకు అందజేయుట జరుగుచున్నది.85 సంవత్సరముల ఉత్సవముల సందర్భంగా సభ్యులకు మరియు డిపాజిటర్లకు సుమారుగా రూ. 1 కోటివిలువగల బహుమతి (గిఫ్ట్) అందజేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడమైనది. తేది 11-12-2024 బుధవారం ఉదయం 10-00 గంటలకు "శ్రీ సాంబమూర్తి ఆడిటోరియం" విశాఖపట్నం పోర్టు అధారిటీ నందు ఈమహొత్సవము జరుపుటకు ఏర్పాట్లు చేయడమైనది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా ఆంగ ముత్తు చైర్ పర్సన్ పోర్ట్ అథారిటీ మరియుపోర్టు అధికారులు, కోఆపరేటివ్ అధికారులు ప్రత్యేక అతిధులుగా హాజరుకానున్నారు. కార్యక్రమంలో శ్రీరామ్ మూర్తి అధ్యక్షుడు జై బాలాజీ ఆయన పేరు బాలాజీ బాలాజీ సిహెచ్ బాలాజీబాలాజీ ఉపాధ్యక్షులు సురేష్ డైరెక్టర్ చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నవారు.

# గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి



విశాఖపట్నం, డిసెంబర్ 9(ప్రజాక్షేత్రం):

గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగజన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మంత్రి గారిని కలిసిన వారిలో గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ అదనపు ప్రధాన కార్యదర్శి ప్రేమ్ సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి గణేష్ వర్మ, కార్యవర్గ సభ్యుల నాగేంద్ర ఉన్నారు అమరావతి లోని వెలగపూడి సచివాలయంలో మంత్రిగారి ఛాంబర్ నందు కలిసి గ్రామ వార్డ్ దివ్యాంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్నటువంటి ప్రధానమైనటువంటి ఈ క్రింది అంశాలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరిగింది. 1. గ్రా వ ం వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగుల మనోవేదనను అర్థం చేసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. గత ప్రభుత్వంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు అనేక రకాలైనటువంటి సమస్యలతో ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అయినా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బాధలను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. దివ్యాంగ ఉద్యోగులు విధులకు హాజరై సర్వేలను చేస్తున్నారు. ఇంటి ఇంటికి కి తిరిగి సర్వే చేయుట లో దివ్యాంగ ఉద్యోగులు చాలా ఇబ్బందులు గురి అవుతున్నారు. ఫీల్డ్ విధులైనటువంటి పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ , హౌస్ హోల్డ్ సర్వే, రీ సర్వే, స్కిల్ సర్వే బి ఎల్ వో డ్యూటీస్ , ఆధార్ సెంటర్స్ ఇంచార్జ్ డ్యూటీస్ మరియు ఇక ముందు రాబోయే సర్వేల నుండి తక్షణమే మినహాయిం పు ఇవ్వాలని , అదేవిధంగా దివ్యాంగ ఉద్యోగులు ప్రభుత్వ కార్యాల యాల్లో పనిచేసుకునే విధంగా దివ్యాంగ ఉద్యోగుల పట్ల మానవత దృక్పథంతో జీవో కాని, సర్కులర్ కానీ విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. 2.దివ్యాంగులకు దివ్యాంగ ఉద్యోగులకు రక్షణ కవచంగా అనేక చట్టాలు ఉన్నప్పటికీ ఆ చట్టాలు క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడంతో దివ్యాంగులు, దివ్యాంగ ఉద్యో గులు అనేక రకాలుగా ఇబ్బంది పడుతూ మానసిక వేదనకు గురి అవుతున్నారు దయచేసి దివ్యాంగుల చట్టం 2016 ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో తక్షణమే అమలుపరచాలని దివ్యాంగ ఉద్యోగుల సంఘం తరపున కోరుకుంటున్నాము. 3 దివ్యాంగ ఉద్యోగులకు రిజర్వేషన్లు పారదర్శకంగా అమలు చేసి ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తయిన దివ్యాంగ ఉద్యోగులకు సీనియార్టీ ప్రాతిపదికన ప్రమోషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాము 4 దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చినంత మాత్రాన గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగులు సాధారణ ఉద్యోగులతో సమానంగా పనిచేయడం అసాధ్యమైనదని మీకు తెలిసిన విషయమే కావున దివ్యాంగ ఉద్యోగుల పట్ల సహృదయంతో వారికి మంచి చేసే విధంగా వారికి అనుకూలంగా జీవోలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము 5వికలాంగులకు ఆరోగ్య సమస్యలు తో ఇబ్బంది పడతాము కాబట్టి క్యాజువల్ లీవ్స్ 15 నుంచి 25 దాకా పెంచాలని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాము. 6.ప్రభుత్వ కార్యాలయాలు దివ్యాంగ ఉద్యోగులకు వారికి అనువైన చోట టాయిలెట్లు ర్యాంపులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.7.దివ్యాంగ ఉద్యోగుల పీహెచ్ అలవెన్స్ 5000 పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాము. 8 వివాహము కానీ దివ్యాంగ ఉద్యోగుల కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించడానికి వారికి హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లోను రైస్ కార్డు లోను సింగిల్స్ స్ప్లిట్ ఆప్షన్ దివ్యాంగ ఉద్యోగి వేరు చేసే విధంగా ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. 9.గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను ఉన్నత అధికారులు వేధించడాని అరికట్టాలని దివ్యాంగ ఉద్యోగుల పట్ల దురుసుగా మరియు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని , దివ్యాంగులకు ఉన్న లోపాన్ని గుర్తుచేస్తూ హేళన చేసి మాట్లాడటం వారికి ఉన్న హక్కులను కాలరాస్తు వారికి సెలవు మంజూరు చేయకుండా ఆఫీసు లో గంటల తరబడి కూర్చోబెట్టి మానసిక వేదనకు గురిచేయడం, కించపరిచే విధంగా మాట్లాడే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని దివ్యాంగ ఉద్యోగుల సంఘం తరపున కోరుకుంటున్నాము.

## న్యూఢిల్లీలో జరిగే పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్‌కి భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశి ఎంపిక

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్



భద్రాచలం, డిసెంబర్ 9,(ప్రజాక్షేత్రం ):-

డిసెంబర్ 16 నుంచి 19 వరకు న్యూఢిల్లీలో జరిగే పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు ( ఇంటర్నేషనల్ గోల్డ్ మెడలిస్ట్) మోడెం వంశీ ఎంపికైనట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి మాట్లాడుతూ, గతంలో మోడెం వంశీ మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మరియు సౌత్ ఆఫ్రికాలో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకాలు సాధించడమే కాకుండా స్ట్రాంగ్ మెన్ టైటిల్ ను కూడా గెలుచుకోవడం జరిగింది.ఈ పోటీలకు ఎంపికైన మోడెం వంశీని, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు వి మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ, జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి, మహంతి వెంకటకృష్ణాజి (సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) పట్టణంలోని పలు క్రీడా సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు అభినందించడం జరిగింది.


## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

వికారాబాద్, డిసెంబర్ 9(ప్రజాక్షేత్రం):



ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ పుట్టినరోజు ను పురస్కరించుకొని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్..ఆదేశాల మేరకు బంట్వారంమండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పోచారం వెంకటేశం , నూర్నంపల్లినర్సిములు,సీనియర్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మరియు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేడుకగా "పచ్చబొట్టు" కవితా సంకలన ఆవిష్కరణ



భీంగల్ డిసెంబర్ : 9 (ప్రజాక్షేత్రం) :

నిజామాబాద్ జిల్లాకు చెందిన కవులు డాక్టర్ నాళేశ్వరం శంకరం, ఘనపురం దేవేందర్,జి నరసింహస్వామి, తిరుమల శ్రీనివాస్ ఆర్య, నరాల సుధాకర్ కలిసి రూపొందించిన "పచ్చబొట్టు" కవితా సంకలనాన్ని తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు,ప్రఖ్యాత కవి డాక్టర్ నందిని సిద్దారెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన తెలంగాణ రచయితల సంఘం పదేండ్ల సాహిత్య సభలలో ఈ పుస్తకాన్ని ఆవిష్క రించారని కొరవి గోపరాజు సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ కవి కంకణాల రాజేశ్వర్ సోమవారం మీడియా సమావేశంలో తెలిపారు.నందిని సిద్ధారెడ్డి ప్రసంగిస్తూ నిజామాబాద్ జిల్లాలో బలమైన సాహిత్య వాతావరణం ఉందని అభినందించారు.జి. నరసింహస్వామి కవిత్వంలో గాఢత,పద చిత్రాలు,ఘనపురం దేవేందర్ కవిత్వంలో ఉత్సాహం, ప్రాసంగికత, నరాల సుధాకర్ కవిత్వంలో విలక్షణ ఇతివృత్తం,తిరుమల శ్రీనివాస్ ఆర్య కవిత్వంలో క్లుప్తత లక్షణాలు కాగా డాక్టర్ నాళేశ్వరం శంకరం కవిత్వంలో ఈ అంశాలన్నీ కనిపిస్తాయని విశ్లేషించారు. నిజామాబాద్ కవులు రూపొందించిన పచ్చబొట్టు కవితా సంకలనం స్ఫూర్తిగా తీసుకొని ఇతర జిల్లాలలో కూడా కవితా సంకలనాలు తీసుకురావాలని తెలంగాణ రచయితల సంఘం సభ్యులకు సూచించారు. తెలంగాణలో వస్తున్న చిక్కని చక్కని కవిత్వానికి పచ్చబొట్టు కవితా సంకలనం నిదర్శనం అన్నారు.తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ పచ్చబొట్టు కవితా సంకలనానికి సంపాదకులుగా వ్యవహరించారు. జనగామ జిల్లా తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు బిల్లా మహేందర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి నేటి నిజం సంపాదకులు బైస దేవిదాస్,తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి శంకర్,తెలంగాణ రచయితల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షురాలు ఎం.కవిత,జీడి రమేశ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణం నాసిరకం....

## - లబ్ధిదారులు ఎంపిక అవినీతిమయం......

- ఎమ్మెల్యే ఉన్నత అధికారులు వచ్చి డబుల్ బెడ్ రూములను పరిశీలించాలి..!
- గ్రామసభల ద్వారా లబ్ధిదారులు ఎంపిక జరగాలి....
- సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన సిపిఐఎం బృందం

**భద్రాచలం, డిసెంబర్ 09(ప్రజాక్షేత్రం)**

డబుల్‌బెడ్ రూమ్‌ఇళ్ల నిర్మాణంలో అవినీతి రాజ్యమేలుతూ నాసిరకంగా నిర్మిస్తున్నారని నిర్మాణాలు పూర్తి కాకుండానే హడావుడిగా అధికారులు పంపిణీ సిద్ధం చేయడం సరైనది కాదని గ్రామసభ ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు చేయాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏ ఎం సి కాలనీలో డబుల్ బెడ్ రూమ్



ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు పాత్రికేయ బృందంతో కలిసి పరిశీలించిన పార్టీ బృందం నాసిరకంతో ఇండ్లు నిర్మించిన ఫలితంగా పగుళ్లకు గురై బీటలు వారిన గోడలను, కుంగిపోయిన ఫ్లోర్లను మీడియాకి చూపించారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జిల్లా స్థాయి అధికా రులు వచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించాలని కోరారు. డబుల్ బెడ్‌రూమ్‌ల వద్ద కరెంటు మీటర్లు గాని బోరు గాని లేవని ఇవి గతంలోనే చోరీకి గురి అయినాయని అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నేటికీ ఆ సమస్య పరిష్కరించలేదని నీళ్లు లేక కరెంటు లేకుండా లబ్ధిదారులు ఎలా ఉంటారని ప్రశ్నించారు. 110 ఇల్లు పూర్తి అయిన వెంటనే లబ్ధిదారుల ఎంపిక కూడా పూర్తయిందని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని పంచాయతీ పరిధిలో గ్రామసభ పెట్టి లబ్ధిదారులు ఎంపిక చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం నాశిరకం లబ్ధిదారులు ఎంపికలు అవినీతిమయం స్పష్టంగా కనబడుతుందని ఆయన ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ లో జరుగుతున్న ఈ అవినీతి అక్రమాలపై సిపిఐఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. అదేవిధంగా 2017 వ సంవత్సరంలో ఎమ్మెల్యే సున్నం రాజయ్య హయాంలో ఇచ్చిన 250 ఇండ్లకు నేటికీ అధికారులు లబ్ధిదారుల పేరు మీద పట్టాలు ఇవ్వలేదని వెంటనే వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగ, ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారేల్లి సంతోష్ కుమార్,పట్టణ కమిటీ సభ్యులు ఉస్తెల జ్యోతి, కుంజ శ్రీనివాస్, ఎన్ నాగరాజు ధనకొండ రాఘవయ్య , ఎస్.అజయ్ కుమార్ ఛాట్ల శ్రీనివాస్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సతీష్ బాబు మాజీ వార్డ్ మెంబర్ మడెం లక్ష్మి స్థానిక నాయకులు కుంజా విజయ,సున్నం ప్రవీణ్ ,సాగరిక తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రా భద్రాద్రి క్షేత్రంలో జరిగే శ్రీరామ పాదుకుల పూజలో పాల్గొని ధన్యులు కండి-అనంతపల్లి శ్రీనివాస్

- చిన్న జీయర్ స్వామి రాకతో భారీ ఏర్పాట్లు



**ప్రత్తిపాడు ప్రజాక్షేత్రం ప్రతినిధి**

ఎన్నో జన్మల పుణ్యఫలం ఉంటేనే కానీ చిన్న జీయర్ స్వామి లాంటి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దర్శన భాగ్యం కలగదని ప్రముఖ వ్యాపారవేత్త అనంతపల్లి శ్రీనివాస్,వారి సతీమణి సరళ అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో నిర్మాణంలో ఉన్న ఆంధ్రా భద్రాద్రి క్షేత్రానికి ఈ నెల 12న ఆంధ్రా భద్రాద్రి క్షేత్రానికి వేద గురువు చిన్న జీయర్ స్వామి వస్తుండడంతో శ్రీరామ సేవక్ సభ్యులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.మహిళా భక్తులు అత్యంత నియమనిష్టలతో శ్రీరామ పాదుకుల పూజ నిమిత్తం పూజా ద్రవ్యాల సామాగ్రి ప్యాకింగ్ చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12 న చిన్న జీయర్ స్వామి పూజ కైంకర్యాలు తర్వాత ఉదయం గంటల నుండి స్వామివారి దర్శనం,ప్రవచనాలు ఉంటాయని,అనంతరం 9 గంటలకు వివిధ రకాల హిందూ సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలతో భారీ ఊరేగింపుగా చిన్న జీయర్ స్వామి,అహోబిళ జీయర్ స్వామి ఆంధ్రా భద్రాద్రి క్షేత్రానికి చేరుకుని శ్రీరామపాదుకుల పట్టాభిషేక పూజ స్వీయ పర్యవేక్షణలో ప్రారంభిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ సేవక్ సభ్యులు చాట్ల పుష్పారెడ్డి, గోగుల వెంకటేశ్వరరావు,రెడ్నం రాజా తదితరులు పాల్గొన్నారు



## గ్రామ రెవెన్యూ సదస్సులో వచ్చిన

# అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

- నన్నూరు గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల కబ్జాలను అరికట్టాలి



**ఓర్వకల్ 09 డిసెంబర్ ప్రజాక్షేత్రం**

నన్నూరు గ్రామం రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నన్నూరు రెవెన్యూ సదస్సులో స్పెషల్ కలెక్టర్ మరియు తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్ మధుసూదన్ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ షాజహాన్ జి




శ్రీధర్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నన్నూరు గ్రామంలో బడుగు బలహీన వర్గాల పేదలు అనేకమంది గత 40 50 సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి పట్టా పాస్ పుస్తకాలు పొందిన వారి భూములు ఆన్లైన్ లో లేక ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు రైతు భరోసా విత్తనాలు ఎరువులు బ్యాంకు లోన్లు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఉదాహరణకు రాసిక సుబ్బమ్మ భర్త ఆంజనేయులు సర్వే నంబర్ 157 లో ఎకరా 25 సెంట్లు భూమి గత 70 సంవత్సరాలుగా కొని సాగులో ఉన్న పట్టా భూమి ఆన్లైన్లో నమోదు చేయడం లేదు మరియు మంగలి చిన్నమద్దయ్య సన్నాఫ్ పెద్ద సుంకన్న సర్వే నంబర్ 150/3 పట్టా భూమి 2010లో రిజిస్టర్ పట్టా కొనడం జరిగింది కానీ ఇంతవరకు ఆన్లైన్లో నమోదు చేసి పాసు పుస్తకం మంజూరు చేయలేదు కనుక తక్షణమే ఆన్లైన్ లో లేని భూములను ఆన్లైన్లో నమోదు చేసి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు మరియు ఈ మధ్యకాలంలో జాతీయ రహదారిని అనుకుని ఉండడంతో భూముల విలువ విపరీతంగా పెరిగిపోయిందని ఈ నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అక్కడక్కడ భూములు కొని పక్కలో ఉన్న దళితులు బీసీలు పేదల భూములను జెసిబి మరియు డోజర్లతో అక్రమనకు గురి చేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు వీటి పైన తక్షణమే తాసిల్దార్ గారు మరియు కలెక్టర్ గారు స్పందించి అక్రమ దారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతులను కూడగట్టి ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాసుం భాష నాగరాజు మంగళి చిన్న మద్దయ్య రాసిక శ్రీనివాసులు ఆకుల మధు దస్తగిరి దానమయ్య సిద్దయ్య ఎర్రమల మోజెస్ రాశిక శేషన్న తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ యువకుడికి జాక్‌పాట్..

## - రూ.2 కోట్ల ప్యాకేజీతో అమెజాన్‌లో ఉద్యోగం.

**వికారాబాద్ జిల్లా, డిసెంబర్ 9(ప్రజాక్షేత్రం):**






వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలం తుంకిమెట్ల గ్రామా నికి చెందిన యువకుడికి అరుదైన అవకాశం దక్కింది. గ్రామా నికి చెందిన అర్బాజ్ ఖురేషీ అనే యువకుడు ప్రఖ్యాత అమెజాన్ సంస్థలో కళ్లుచెదిరే ప్యాకేజీతో ఉద్యోగం సాధించాడు. ఏడాదికి రూ.2 కోట్ల వార్షిక వేతనంతో ఉద్యోగం పొందాడు. దీంతో గ్రామస్తులు అతడిని అభి నందిస్తున్నారు.వికారాబాద్ యువకుడికి జాక్‌పాట్రూ.2 కోట్ల ప్యాకేజీతో అమెజాన్‌లో ఉద్యోగంహర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులుఅమెజాన్‌లో ఉద్యోగంవికారాబాద్ జిల్లాకు చెందిన ఓ యువకుడు తన ప్రతిభతో లక్కీ ఛాన్స్ కొట్టే శాడు. ప్రపంచ ప్రఖ్యాత అమెజాన్ ఐటీ కంపెనీ అమెజాన్‌లో కళ్లు చెదిరే ప్యాకేజీతో ఉద్యోగం సాధించా డు. జిల్లాలోని బొంరాస్పేట మండలం తుంకిమెట్ల గ్రామానికి చెందిన అర్బాజ్ ఖురేషీ అమెజాన్‌లో రూ.2 కోట్ల వార్షిక వేతనంతో ఉద్యోగానికి ఎంపిక య్యాడు. అప్లైడ్ సైంటిస్ట్ ఉద్యోగానికి రూ. 2 కోట్ల ప్యాకేజీతో ఎంపికయ్యారు. ఇప్పటికే ఆఫర్ లెటర్ అందుకోగా.. నేడు ఉద్యో గంలో చేరనున్నారు. ఐఐటీ పట్నా నుంచి 2019లో ఖురేషీ కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశాడు. బీటెక్ మూడో సంవ త్సరంలో ఉండగానే.. ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ మెషిన్ లెర్నింగ్ ఎక్స్‌ఫర్ట్ గేల్ డయాస్ వద్ద 3 నెలలు ఇంటర్న్‌షిప్ పూర్తి చేశారు. ఆ తర్వాత బెంగళూరులోని మైక్రోసాఫ్ట్ రీసెర్చ్‌లో రెండేళ్ల పాటు పనిచేశారు. 2023లో అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ నుంచి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏ. ఐ ), మెషిన్ లెర్నింగ్‌లో ఎంఎస్ పట్టా అందుకున్నాడు. తాజాగా.. అమెజాన్ ఐటీ సంస్థలో రూ.2 కోట్ల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించాడు. ఖురేషీ తండ్రి యాసిన్ ఖురేషీ ప్రస్తుతం తెలంగాణ ఎక్సైజ్ జాయింట్ కమిషనర్‌గా పని చేస్తున్నారు. కొడుకు ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించటం పట్ల తల్లిదండ్రులతో పాటుగా.. గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.

### గాయపడ్డ వారిని పలకరించి ఆర్థిక సాయం చేసిన ముదునూరి మురళి కృష్ణంరాజు



**పత్తిపాడు ( ప్రజాక్షేత్రం ప్రతినిధి )**

ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి గ్రామంలో కొల్లు యేసుబాబు అబ్బాయి ఇటీవల ప్రమాదవసత్తు గాయపడ్డారు వారిని పలకరించి ఆర్థిక సాయం చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొనగాల అప్పల రాజు ఎంపీటీసీ మొల్లి వీరబాబు మాజీ ఎంపీటీసీ అల్లి సత్తిబాబు అనకా పల్లి నూకరాజు చంద్రాడ రాజు చంద్రడ అచ్చి బాబు గోనగల శ్రీను బోడపాటి వీరానాగేశ్వరరావు బుర్రి నాగేశ్వరరావు కొన్నేంపూడి అప్పా రావు గుమ్మలా నాగేశ్వరరావు బొండ్డు కుమార్ బాబు నీలి రాంబాబు మరియు ముఖ్య నాయకులు శ్రేణులు పాల్గొన్నారు

### ప్రజా పాలన విజయోత్సవాల్లో పారిశుద్ధ్య కార్మికులకు పి పి ఈ కిట్ల పంపిణీ




**భీంగల్ డిసెంబర్: 9(ప్రజాక్షేత్రం):**

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సోమవారం పురపాలక కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు పి పి ఈ కిట్లను మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత, సురేందర్ కార్మికులకు అందజేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పని జరిగే ప్రదేశాల్లో తప్పనిసరిగా పి పి ఈ కిట్లను ధరించి పని చేయాలని అన్నారు. పనిచేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ వై.రామకృష్ణ ,కౌన్సిలర్ లు బోదిరె నర్సయ్య,సతీష్ గౌడ్,ధారావత్ లింగయ్య, మూతలత,సిహెచ్ గంగాధర్,మల్లెల రాజశ్రీ, షమీం బేగం,కో ఆప్షన్ సభ్యులు పర్సనవీన్, అజ్మతుల్లా,నాయకులు మల్లెల ప్రసాద్,మేనేజర్ నరేందర్,ఇన్చార్జ్ ఆర్ ఐ రాజేశ్వర్,జూనియర్ అసిస్టెంట్ కె.నవీన్, ఇంచార్జ్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ ఓంకార్, పల్లికొండ శ్రీధర్,వార్డ్ ఆఫీసర్లు,మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయల పాత్ర చాలా కీలకం

- నాణ్యమైన చదువుల కోసం విద్యారంగంలో నూతన సకానికి నాంది
- జీవీఎంసీ 58వ వార్డు అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు



**విశాఖపట్నం, డిసెంబర్ 7(ప్రజాక్షేత్రం):**

విశాఖపట్నం శనివారం 58 వ వార్డ్ పరిధి జీవీఎంసీ స్కూలు, శ్రీహరి పురం, మొలగాడ, పిలకవానిపాలెం, గొల్లలపాలెం, మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయ తల్లితండ్రుల సమావేశంను 58 వా వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కళింగ వైశ్య బీసీ సాధికారిక కన్వీనర్ కోరాడ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు కు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.ఈసమావేశంలో ,58వ వార్డు అధ్యక్షులు విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారిక కన్వీనర్ కోరాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ. శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గణబాబు ఆదేశాలతో విద్యార్థుల బంగారు భవిష్యత్తు,నాణ్యమైన చదువుల కోసం ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని 58వ వార్డు అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు అన్నారు.చిన్నారుల లో విద్య మరియు ఇతరరంగాల్లో ఉన్నా నైపుణ్యతను వెలికి తియాలన్న దృఢసంకల్పంతో తల్లిదండ్రుల ఉపాధ్యాయ మీటింగ్ నిర్వహించడం జరిగిందని దీని ద్వారా విద్యారంగంలో నూతన సకానికి రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తులలో భాగంగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయల పాత్ర చాలా కీలకమని,విద్యార్థులందరూ ఉన్నత విద్యలో రాణించాలని కొనియాడారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు ఎక్కువ ఉన్నాయి, మీ ఆర్థిక భారం తగ్గించాలని, గవర్నమెంట్ స్కూల్లో, పోస్ట్ గ్రాడ్యుయేట్ చేసే ఉపాధ్యాయులతో మీకు, నాణ్యమైన విద్య బోధిస్తామనిహామీ ఇచ్చారు, ప్రతి విద్యార్థికి స్కూల్ పుస్తకాలు షూస్ భోజనం మరియు ప్రభుత్వం తరఫున పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు, అనంతరం బాల్య వివాహాలు రద్దు చేయాలని,పేరెంట్స్ తో ప్రతిజ్ఞ చేయించడం అయినది, సర్కారు వారు పేరెంట్స్ కిఏర్పాటు చేసినటువంటి భోజనాల్లో పాల్గొనడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఈ ఎన్డీఏ కోటమి, మరియు స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని, సచివాలయం సిబ్బంది, మరియు గ్రామ సంఘాలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉర్దూ జూనియర్ కళాశాలలో కంప్యూటర్లు పంపిణీ చేసిన ఎన్ఎండి ఫయాజ్



**డిసెంబర్ 9నంద్యాల ప్రజాక్షేత్రం న్యూస్**

నంద్యాల ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ బి కరీముల్లా గారి అధ్యక్షతన నిర్వహించిన కంప్యూటర్ లా పంపిణి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని విద్యార్థినిలకు కంప్యూటర్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ గతంలో మన ప్రియతమ నాయకుడు , మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మాట ఇచ్చిన ప్రకారం ఈరోజు విద్యార్థులకు కంప్యూటర్ లు పంపిణీ చేయడం జరిగిందని . కావున విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలని పిల్లలను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల పట్టణ అధ్యక్షులు మునియర్ ఖలీల్ అహ్మద్ , ఇమాముల సంఘం అధ్యక్షుడు అంజాద్ భాష , టిడిపి నాయకులు మిద్దె ఉసేని , 15 వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్ , కామిని మల్లికార్జున , ఇసుక చాంద్ , ప్రభాకర్ , సుబ్బు తదితరులు పాల్గొనడం జరిగినది

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు..

- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు



**కొండాపూర్ ప్రజాక్షేత్రం డిసెంబర్ 9**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన తర్వాత కేక్ కట్ చేసి సోమవారం ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం రోజునే తెలంగాణ ప్రకటన వచ్చిందని పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని నేతలు పేర్కొన్నారు.తెలంగాణ ఇచ్చిన నిజమైన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్,పార్టీ మండల అధ్యక్షులు ప్రభు,కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, జనరల్ సెక్రెటరీ నర్సింలు,గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మండల యువజన అధ్యక్షులు అశోక్, గంగారం గ్రామ అధ్యక్షులు గోపాల్, ఆత్మ కమిటీ మెంబర్ రాజు, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- పరిశ్రమలలో స్థానికులకు ఉపాధి కల్పించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు




**కొండాపూర్ ప్రజాక్షేత్రం డిసెంబర్ 9**

సంగారెడ్డి లో జరిగే సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు.

నేడు కొండాపూర్ మండలం మల్కాపూర్ చౌరస్తాలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం ప్రారంభం చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో జిల్లా కు నిధులు కేటాయించాలని అన్నారు. సింగూర్ పైన ఉన్న సంగమేశ్వర బసవేశ్వర లిఫ్ట్ లకు నిధులు కేటాయించాలని అన్నారు. సింగూర్ నీళ్లు పూర్తిగా కేటాయించటం ద్వారా జిల్లా సస్యాశ్యామల అవుతుందని అన్నారు. జిల్లాలోని పరిశ్రమలలో స్థానికులకు ఉపాధి కల్పించాలని అన్నారు.నిత్యం ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్న సిపిఎం రాష్ట్ర మహాసభ లు సంగారెడ్డి లో జనవరి 25 నుండి 28 వరకు జరుగుతునాయని వాటి జయప్రదం కోసం సహ కరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు ఎం నర్సిములు, అశోక్, బాబురావ్, మహేష్, కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమతి సోనియా గాంధీ గారి 78 వ జన్మదిన వేడుకలు

- నాంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది



**నాంపల్లి డిసెంబర్ 9(ప్రజాక్షేత్రం)**

ఈరోజు నాంపల్లి మండల కేంద్రంలో శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మదినం పురస్కరించుకొని నాంపల్లి మండల ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ మరియు అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామాల్లో పారిశుద్ధ సమస్యను పరిష్కరించాలి

- ప్రధాన రహదారుల మూలమలుపుల దగ్గర ప్రమాదాలు జరగకుండా లైటింగ్ బోర్డులను ఏర్పాటు చేయాలి.
- అర్హులైన పేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింప చేయాలి.



**మునుగోడు డిసెంబర్ 9(ప్రజాక్షేత్రం)**

మండలంలో అన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యం పేరుకుపోయిందని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను వర్తింప చేయాలని, మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యల మీద స్థానిక మండల అభివృద్ధి అధికారికి డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు మాట్లాడుతూ, గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా చెట్లు పెరగడం వలన మూలమలుపుల దగ్గర ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతోటి మండలంలోని ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో ప్రమాదాలు జరిగిన వార్తలు వింటున్నామని తెలియజేశారు, మునుగోడు నుండి చౌటుప్పల్ రహదారి వెంబడి చల్మెడ సరిహద్దు నుంచి మునుగోడు మండల కేంద్రం వరకు రోడ్డు ఇరువైపులా చెట్లు పెరిగి ఉన్నాయని తక్షణమే వాటిని తొలగించి రాకపోకలకు అంతరాయం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు, గత నెల క్రితం ఈదురు గాలులతో కూడిన వర్షం వచ్చినప్పుడు రహదారి వెంబడి ఉన్న చెట్లు విరిగి పడిన పరిస్థితులను చూసామని ఎంపీడీవో గారికి గుర్తు చేశారు, చీకటి మామిడి సబ్ స్టేషన్ దగ్గర రోడ్డుకు అండర్ గ్రౌండ్ మోరి నిర్మాణం చేపట్టారని అక్కడ ఎడమవైపు మార్గంలో గుంతగా మారడం వలన వాహనాలు కుడివైపునగా రాంగ్ రూట్ లో వెళ్లడం జరుగుతుందని, దీని వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తక్షణమే మరమ్మత్తులు చేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 6 గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అర్హులైన ప్రతి పేదవాడికి ఎలాంటి షరతులు లేకుండా వర్తించే విధంగా, అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడిలకు తలపకుండా పేద ప్రజలకు ఇండ్లు వర్తించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు, గ్రామాల్లో కొంతమంది పైరవీకారులు తయారై పేద ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసే ప్రమాదం ఉందని , పైరవీకారుల చేతుల్లో ప్రజలు మోసపోకుండా అధికారులు చొరవ చూపాలని, ఎవరి మాటలు నమ్మవద్దని అధికారులు ఒక ప్రకటనలో తెలియజేయాలని కోరారు, ప్రధాన రహదారి వెంబడి మూలమలుపుల దగ్గర లైటింగ్ బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని, తక్షణమే ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు, నిత్యం ప్రమాదాలు జరుగు స్థలాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, శివ, యాదయ్య పాల్గొన్నారు.

## క్యాన్సర్ బిపి షుగర్ పరీక్షలు సర్వే తనిఖీ

- జిల్లా నోడల్ అధికారి కాంతారావు నాయక్






**డిసెంబర్ 9 సిరివెళ్ల ప్రజాక్షేత్రం న్యూస్**

స్థానిక మండల పరిధిలోని - సోమవారం నాడు-మూడు మరియు నాలుగు ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో నిర్వహిస్తున్న క్యాన్సర్ మరియు బీపీ షుగర్ వ్యాధుల సర్వేను జిల్లా నోడల్ అధికారి కాంతారావు నాయక్, సి.హెచ్. ఓ రామ్మోహన్ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబరు 14వ తేదీన ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటికి పూర్తయ్యేంత వరకు సర్వేనిర్వహిస్తామని తెలిపారు. 18 సంవత్సరములు దాటిన వారందరికీ బీపీ,షుగరు హిమోగ్లోబిన్ పరీక్షలు మరియు 30 సంవత్సరముల దాటిన వారందరికీ నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్, గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ గురించి ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి చేస్తున్న సర్వే ను తనిఖీ చేశారు. బి.పి, షుగరు నిర్ధారణ అయిన వారందరికీ ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి ద్వారా ట్రీట్మెంట్ ఇస్తామన్నారు. రోజుకు ఐదు నుండి ఏడు ఇళ్ల వరకు ఆరోగ్య సిబ్బంది సర్వే నిర్వహిస్తారని తెలిపారు.క్యాన్సర్ అనుమానిత కేసులను ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి టెస్ట్ చేయించి నిర్ధారిత కేసులకు చికిత్స అందిస్తామన్నారు. అసంక్రమిత వ్యాధులను ముందస్తు గా గుర్తించి నిర్ధారిత కేసులకు సకాలంలో చికిత్స అందిస్తే మరణాల బారి నుండి కాపాడగలమని తెలిపారు.కాబట్టి గ్రామ ప్రజలందరూ ఆరోగ్య సిబ్బంది చే నిర్వహించే సర్వేకి సహకరిం చవలసిందిగా తెలిపారు.సి హెచ్ ఓ రామ్మోహన్ రెడ్డి సర్వే యొక్క ప్రగతిని నోడల్ అధికారికి వివరించారు. నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయ గలమని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి ఎమ్. ఎల్ హెచ్ పివసంత ఆరోగ్య సిబ్బంది లక్ష్మీదేవి అజిని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీంగల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**భీంగల్ డిసెంబర్ : 9 (ప్రజాక్షేత్రం) :**



భీంగల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె జె నర్సయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి డెలికేట్ కుంట రమేష్, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్,కౌన్సిలర్ సిహెచ్ గంగాధర్,సతీష్ స్వామి,నల్లూరి శ్రీనివాస్,సాయిబాబా, నవీన్ జుబేర్,కుర్తి లాల్ తదితరులు పాల్గొన్నారు.

## మా మంచినీటి సమస్యను తీర్చండి

**నిజామాబాద్ డిసెంబర్:09(ప్రజాక్షేత్రం):**



ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రజావాణిలో మంచినీటి సమస్యపై అధికారికి సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.నాగారం రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్స్ లో దాదాపు 15 రోజులుగా మంచినీటి సమస్య తీవ్రత పెరిగిందని అపార్ట్మెంట్స్ లో ఉంటున్న వారికి గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఫస్ట్ సెకండ్ థర్డ్ ఫ్లోర్లకి మంచినీరు మోయడం వల్ల చాలామంది ఆసుపత్రులు అయ్యారని ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు త్వరగా స్పందించాలి లేదంటే ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కమిటీ సభ్యురాలు శ్రీదేవి అపార్ట్మెంట్ డెవలప్మెంట్ కమిటీ జనరల్ సెక్రెటరీ పవర్ కృష్ణ క్యాషియర్ వాసాల వేణుగోపాల్ పాల్గొన్నారు.

## భర్తను హత్య చేసిన భార్య



**వికారాబాద్,ప్రతినిధిడిసెంబర్ 9( ప్రజాక్షేత్రం) :**

తాండూరు మున్సిపల్ పరిధిలో గల ఇందిరమ్మ కాలనీలో దారుణం చోటు చేసుకుంది. తాగి వేధిస్తున్నాడని ఓ భార్య తన భర్తను రాయితో మోది హత్య చేసింది. ఈ సంఘటన సోమవారం జరిగింది. యాలాల ఎస్ఐ గిరి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇందిరమ్మ కాలనీకి చెందిన ఖాజా మియా (30), భార్య అర్షా భేగం, పిల్లలతో కలిసి జీవిస్తున్నాడు. ఖాజా మియా మద్యానికి బానిక కావడంతో పాటు తాగి భార్యను వేధించే వాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. తాజాగా మళ్లీ ఖాజా మియా తాగి వేధించడంతో విసుగు చెందిన అర్షాభేగం బండరాయితో అతని తలపై బలంగా మోదింది. రక్తపు మడుగులోనే ఖాజా మియా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న యాలాల ఎస్ఐ గిరి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి..

- మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్




**పెద్దేముల్ డిసెంబర్ 9(ప్రజాక్షేత్రం):**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేసిన మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మంబాపూర్ మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్ ల చేత పనులు చేయించుకుని బిల్లులు విడుదల చేయకుండా పెండింగ్ లో పెట్టారని ఆయన అన్నారు. ప్రజల కోసం, గ్రామ అభివృద్ధి కోసం లక్షల రూపాయలు అప్పులు చేసి అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయిస్తే ఇప్పటివరకు బిల్లులు చెల్లించకపోవడం విడ్డూరమని దుయ్యబట్టారు. కనీసం ఈ గవర్నమెంట్ లోనైనా బిల్లులు చెల్లిస్తారేమోనని సంవత్సర కాలం నుండి కళ్ళల్లో వత్తులు వేసుకొని ఎదురుచూసినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పష్టత రాకపోవడం మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని నిన్న అసెంబ్లీని ముట్టడించే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచ్ ల సంఘం పిలుపు మేరకు, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసే క్రమంలో, మమ్మల్ని వెళ్ళనివ్వకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారని ఆయన వెల్లడించారు. ప్రజల కోసం పనిచేసిన మమ్మల్ని ఈ విధంగా అరెస్టు చేయడం సరియైనది కాదని పోలీసులు ఈ విధంగా ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమని స్పష్టీకరించారు. ఈ కార్యక్రమంలో మంబాపూర్ మాజీ సర్పంచ్ లు.. శ్రావణ్ కుమార్, ఘాజీపూర్ మాజీ సర్పంచ్ వీరప్ప, బండపల్లి మాజీ సర్పంచ్ రమేష్, రాందాస్, మారేపల్లి తండా మాజీ సర్పంచ్ సంతోష్, లింగంపల్లి ఉపసర్పంచ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీమతి. సోనియా గాంధీ జన్మదిన వేడుకలు,



**వికారాబాద్ డిసెంబర్ 9 (ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రదాత శ్రీమతి. సోనియా గాంధీ పుట్టినరోజు ను పురస్కరించుకొని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ గారి ఆదేశాల మేరకు వికారాబాద్ పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు శ్రీ. అర్ధ. సుధాకర్ రెడ్డి గారు మండల పార్టీ అధ్యక్షులు . బిల్లపాటి. రాజశేఖర్ రెడ్డి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60ఏండ్ల తెలంగాణ కల సాకారం చేసిన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ గారిని తెలంగాణ ప్రజలు ఎల్లపుడు తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని తెలంగాణ ప్రజలు అదే కృతజ్ఞతభావం తో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తెచ్చారని సోనియామ్మ దీవెనలతో రాష్ట్రంలొ ప్రజారంజక పాలన సాగుతుంది సోనియామ్మకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను కలిగించాలని ప్రార్థించారు . రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేసే వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సైనికుల్ల పోరాడాలని . ప్రియాంక గాంధీ. వాయనాడ్ ఉపఎన్నికలో భారీ మెజారిటీ తో గెలవడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలొ మాజీ మున్సిపల్ చైర్మన్ . సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్. కిషన్ నాయక్,ముక్తార్ షరీఫ్, . రమేష్ కుమార్, రాంచంద్రారెడ్డి,జాఫర్, రాఘవన్ నాయక్,కౌన్సిలర్ లు మురళి,హీరేకర్ సురేష్,రెడ్యానాయక్, శ్రీనివాస్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి, మల్లేశం, మనోహర్ గౌడ్, శివయ్య, బస్వారాజ్, జంగయ్య,ఆంజనేయులు, ప్రవీణ్, దస్తగిరి, శ్రీనివాస్, వేమా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సురేష్, కాలీద్, శ్రీకాంత్,విజందర్ రెడ్డి, మహేందర్, నరేందర్, రహీం, చింతల. శేఖర్,ఆనంద్, శివనందం, హాజీపాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా డిసెంబర్ 9 (ప్రజాక్షేత్రం):**

సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్తానిక సమస్థలు సుధీర్ , తో కలిసి స్వీకరించారు ప్రజావాణిలో మొత్తం 118 దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దొంతికుంట చెరువును కబ్జాదారుల నుంచి కాపాడండి



**అశ్వారావుపేట డిసెంబర్ 9 (ప్రజాక్షేత్రం):**

అశ్వారావుపేట పట్టణ నడిబొడ్డున ఉన్న దొంతికుంట చెరువు కబ్జాకు గురైందని పట్టణానికి చెందిన నూనె హనుమంతరావు సోమవారం జిల్లా ప్రజావాణి లో అదనపు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. కబ్జాదారుల నుంచి భూమిని కాపాడాలని కోరారు. చెరువును పూర్తిగా ప్రక్షాళన చేసి రాబోయే తరాలకు అందించేలా చూడాలని కోరారు. పట్టణ ప్రజలు, రైతులకు సాగు, తాగునీరు అందించాలని సూచించారు.

## ఘనంగా సుబ్రమణ్యస్వామి ఉత్సవ వేడుకలు



**దమ్మపేట డిసెంబర్ 9 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలోని నాగేంద్ర స్వామి ఆలయం వద్ద సుబ్రమణ్యస్వామి షష్టి ఉత్సవాలు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం అన్నదానం వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి దమ్మపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ వాసం రాణి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడువేల మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# దళిత జర్నలిస్టుల ఫోరమ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ ఆధ్వర్యంలో వేడుకలు
- దళిత జర్నలిస్టుల ఫోరమ్ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం
- దళితులపై జరుగుతున్న దాడులపై ప్రత్యేక చట్టం అమలు చేయాలి
- అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షలు దళిత జర్నలిస్టులకు అందజేయాలి



**భద్రాద్రి, డిసెంబర్ 09(ప్రజాక్షేత్రం )**

కొత్తగూడెం డిసెంబర్ 9 ( ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లో 09 డిసెంబర్ దళిత జర్నలిస్టుల ఫోరమ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాషాపోగు జాన్ ఆదేశాల మేరకు దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టుల ఫోరమ్ 10 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కొత్తగూడెం ఎస్సీ ఎస్టీ పిసి మైనార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా కేకులు కట్ చేసి అంగరంగ వైభవంగా సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్న దళిత నాయకులను నాయకురాళ్లను పలువురిని దళిత జర్నలిస్టు పోరం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టు ఫోరం ద్వారా దళిత జర్నలిస్టుల సమస్యల కొరకు గత పది సంవత్సరములుగా అలుపెరుగని పోరాటం చేస్తూ దళిత జర్నలిస్టులను చైతన్యం పరుస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. దళితులు అంటేనే చులకనగా చేసే ఈ సమాజంలో దళిత జర్నలిస్టు సమస్యలను నిరంతరం పోరాటం చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ల డంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జాన్ సెక్రటరీ డేవిడ్ రాష్ట్రప్రభుత్వం దృష్టికి అనేక సమస్య లు తీసుకెళ్లడం జరిగింది. దళిత జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపై ప్రత్యేక చట్టం అమలు చేయాలని దళిత బంధు లాగా అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షలు దళిత జర్నలిస్టులకు మొదటి విడతగా అందజేయాలని. డబల్ బెడ్ రూములు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్టులకు మొదటి విడుదల అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి యువజన మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ , అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, జర్నలిస్ట్ బరిగెల భూపేష్ కుమార్. మేదిని లక్ష్మి రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మహిళా సమైక్య నాయకురాలు కరిష రత్నకుమారి నక్క సృజన కూరపాటి రవీందర్ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు బరిగెల సంపూర్ణ . దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ శెట్టి గోపి రవీందర్ బుపేష్ నాగయ్య వినోద్ వికాస్ తదితర నాయకులు పాల్గొన్నారు దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 9 (ప్రజాక్షేత్రం):**



నేడు మండల కేంద్రంలోని జాతీయ కాంగ్రెస్ పార్టీ రథసారథి శ్రీమతి సోనియాగాంధీ గారి జన్మదినం సందర్భంగా అన్నపురెడ్డి పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ గారు. జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోతు భీముడు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో వనమా గాంధీ గారు మాట్లాడుతుసుదీర్ఘకాలం కాంగ్రెస్ అధ్యక్షు రాలిగా సోనియా సేవలందించారని.. సోనియావల్లే ప్రత్యేక తెలంగాణ కల సాకారమైందన్నారు. ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినా సోనియా తృణప్రాయంగా వదిలిపెట్టారని గుర్తు చేశారు. ప్రభుత్వాలు పారదర్శకంగా ఉండాలన్న ఉద్దేశంతో సమాచార హక్కు చట్టం తీసుకొచ్చిన గొప్ప నాయకురాలని,.కోట్లాది ప్రజల తెలంగాణా స్వరాష్ట్ర కలని సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియమ్మ అని కొనియాడారు,ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోసపాటి రాంబాబు, యాదల వెంకన్న, చల్లా పుల్లయ్య, పెంకే పెద్దబ్బాయ్, రూంజా బుచ్చమ్మ, ఇనుగంటి ప్రసాద్, మరియు సంక శ్రీను, వనమా పూర్ణ, వనమా శ్రీను, ఎస్.కె. లాలమధు, వడ్డేపల్లి రాము, చేపూరి భాస్కర్, పాల్గొని, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .

## అరుణోదయ సంస్కృతి సమైక్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దుడ్డు గంగాధర్ ఎన్నిక

**మాక్లూర్ డిసెంబర్ 9 (ప్రజాక్షేత్రం)**



తెలంగాణ రాష్ట్ర అరుణోదయ సంస్కృతి సమైక్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఒడ్డెటి పల్లి గ్రామానికి చెందిన దుడ్డు గంగాధర్ ను ఎన్నుకున్నామని రాష్ట్ర కన్వీనర్ పాపన్న అన్నారు. ఈ సందర్భంలో దుడ్డు గంగాధర్ మాట్లాడుతూ .....ప్రపంచ పురోగతి శ్రమజీవి నెత్తుటిబొట్టులోనే ఉందని అరుణోదయ నమ్మింది సకల సంపదలే కాదు సమస్త కలలు సంస్కృతి శ్రమ నుంచి పుట్టిందని తెలంగాణ నక్సల్బరీ శ్రీకాకుళం గోదావరి లోయ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తుందని అన్నారు. దోపిడి పీడనలకు వ్యతిరేకంగా పాటలు పాడుతానని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో అరుణోదయ సాంస్కృతి సమాఖ్య ను బలోపేతం చేస్తానని ఆయన అన్నారు. కళాకారులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాళ్ల సొంత ప్రయోజనాల కోసమే వాడు కుంటున్నారని ఆయన అన్నారు.అరుణోదయ సంస్కృతి సమైక్య ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యవంతం చేస్తానని. తెలంగాణ రాష్ట్రం కోసం. అనేక సభలో ధూంధాం. ఆట పాటలతో ప్రజల ను చైతన్యవంతం చేశారని ఆయన అన్నారు. గత 15 సంవత్స రాల నుండి అరుణోదయ సంస్కృతి సమైక్య ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేయడంలో ముందు వరుసలో ఉన్నారని ఆయన అన్నారు.ఇకపై పేద ప్రజల బాధలను కష్టాలను పాటల రూపంలో పాడుతానని అన్నారు.

## ప్రైవేటు హాస్పిటల్స్ యజమాన్యులదే ఇష్టరాజ్యం

- ఫైర్ సేఫ్టీ నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్‌లలో రోగులకు చికిత్స.

**నిజామాబాద్ డిసెంబర్09(ప్రజాక్షేత్రం):**



నిజామాబాద్‌లోని అనేక ప్రయివేటు హాస్పిటల్స్ యాజమాన్యాలు తమ హాస్పిటల్స్ ను మునిసిపల్ కార్పొరేషన్ మరియు ఫైర్ సేఫ్టీ నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ లలో రోగులకు చికిత్స చేస్తూ, రోగులకు తీవ్ర హానికరమైన పరిస్థితులకు కారణమవుతున్న ఫిర్యాదుల మేరకు,సోమవారం ఇందూర్ వినియోగదారుల సంక్షే మ సమితి నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి ఆర్.సత్యనారాయణ మరియు సంబంధిత అధికారుల నుండి సమాచారహక్కు చట్టం 2005 పరిధిలో “అక్రమ సెల్లార్ కబ్జా” సమాచారాన్ని సేకరించింది. నిజామాబాద్ లో అతి పెద్ద హాస్పిటల్స్ ప్రగతి నగర్ లో ఉన్న ప్రుడెంట్ హాస్పిటల్, శ్రీ కృష్ణ న్యూరో హాస్పిటల్స్ సెల్లార్ లలో హాస్పిటల్స్ నోటీసుల కాపీలను కార్పొరేషన్ అధికారులు నేడు వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి, ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వి.యన్. వర్మ, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, యాటకర్ల దేవేష లకు నిజామాబాద్ కు సంబంధించిన పూర్తి సమాచారం వివరాలను అందచేశారు. నిజామాబాద్ లో సుమారు (119) అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు వినియోగదారుల మండలి గుర్తించడం జరిగింది.

## 11,12 తేదీల్లో సీఎం కప్ మండల స్థాయి టోర్నమెంట్

**అశ్వారావుపేట డిసెంబర్ 9 (ప్రజాక్షేత్రం):**



సీఎం కప్- 2024 మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం, గురువారం రెండు రోజులు పాటు నిర్వహించాలని నిర్ణయించినట్లు విద్యాశాఖ మండల అధికారి పొన్నగంటి ప్రసాదరావు తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ క్రీడలను స్థానిక వ్యవసాయ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించబడతాయని తెలిపారు.

## మర్పల్లి మండల బి. ర్. స్ నాయకుల అరెస్ట్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 9( ప్రజాక్షేత్రం):**

మర్పల్లి మండలంలో మాజి సర్పంచులను అరెస్టు చేసిన మర్పల్లి పోలీసులు. మాజి సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లుల గురించి రాష్ట్ర సర్పంచుల సంఘము పిలుపు మేరకు సెక్రటరియేట్ ముట్టడి కార్యక్రమమునకు హాజరు కాకుండా అరెస్టులు చేయడం ప్రభుత్వ దిగజారుడు చర్యగా మాజి సర్పంచ్ లు అభివర్ణించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళుతెరిచి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. అరెస్టు అయినా వారిలో మర్పల్లి మాజి సర్పంచ్‌ల సంఘము అధ్యక్షులు బిల్కల్ సర్పంచ్ పడమటి శ్రీనివాస్, పట్లూరు మాజి సర్పంచ్ ఇందిర అశోక్, బుచన్ పల్లి మాజి సర్పంచ్ మధు కర్, పెద్దాపూర్ మాజి సర్పంచ్ గోపాల్ రెడ్డి, సర్పంచ్ లు పిర్యా నాయక్, లక్ష్మయ్య, దామస్తపూర్ మాజి సర్పంచ్ జైపాల్ రెడ్డి బి. ర్. స్ పార్టీ ఉపాధ్యక్షులు మిత్ర , సోసియేల్ మీడియా ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పెన్నులు పలకలు అందించిన ముళ్ళపూడి



**దమ్మపేట డిసెంబర్ 9 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలోని రంగువారిగూడెం గ్రామం ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీమతి సోనియాగాంధీగారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి విద్యార్థులు సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు పలకలు పంచిపెట్టారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు కొనకళ్ల భద్రరావు ధనపు శివ చిలక కృష్ణ ఎర్రపాటి పుల్లారావు తంగేళ్ల విశ్వనాథ్ మైనార్టీ నాయకులు ఎస్.కె రఫీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీల కోసం ఏర్పాట్ల పరిశీలన



**భీంగల్ డిసెంబర్: 9(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 10 డిసెంబర్ నుండి 11 డిసెంబర్ వరకు నిర్వహించే సీఎం కప్ - 2024 మండల స్థాయి క్రీడలు యుపిఎస్ బాబాపూర్ గ్రామంలో ఉదయం 10 గంటలకు ప్రారంభం కాబడును అని ఎంపీడీవో సంతోష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరు అయి విజయవంతం చేయాలని కోరారు.